# ప్రపంచంలో అనువాదం ఒక గొప్ప శక్తి

**తేది: 06.03.2017**

ప్రస్తుత సమాజంలో అనువాదం అన్నది ఒక గొప్ప శక్తిగా చెప్పవచ్చని ఆచార్య ప్రధాన్ గురుదత్త గారు అన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలోని కన్నడ భాష మరియు అనువాద అధ్యయన శాఖ ఆధ్వర్యంలో "ద్రావిడ భాషల్లో అనువాద గ్రంథాలు" అన్న అంశంపై వర్సిటీలోని ఎమెనో భవనంలో రెండు రోజుల యుజిసి జాతీయ సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సులో బెంగళూరు కువెంపు భాషా భారతి ప్రాధికార మాజీ అధ్యక్షులు ఆచార్య ప్రధాన్ గురుదత్త కీలకోపన్యాసం చేస్తూ.. అనువాదం అనేది రెండు భాషలు, రెండు సంస్కృల మధ్య వారధిలా పనిచేస్తుందన్నారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ విధ్వాంసులు, విమర్శకులు, శివమొగ్గ కువెంపు విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖ ఆచార్యులు రాజేంద్ర చెన్ని మాట్లాడుతూ... కన్నడంలోని చరిత్రంతా అనువాదంలో ఉందన్నారు. 10వ శతాబ్దం నాటి పంప నుండి 20వ శతాబ్దం బి.ఎమ్.శ్రీకంతయ్య దీనికి నిదర్శనమని చెప్పారు.

సభాధ్యక్షులు, ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ మాట్లాడుతూ... కన్నడ శాఖలో జరుగుతున్న అకడమిక్ పనులు బాగా జరుగుతున్నాయని, ఇంకా ఈ శాఖలో పనులన్నీ బాగా జరగాలన్నారు.

ఈ సదస్సులో సెమినార్ డైరెక్టర్ ఆచార్య కె.శారద, శాఖాధిపతి డా.జయలలిత, ఆచార్య ఆర్వీయస్ సుందరం, ఆచార్య జి.ఎస్.మోహన్, డా.దుర్గాప్రవీణ్, డా.మల్లేశప్ప, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



